



# మనం

MANAM

చిత్తూరు । తిరుపతి

ఆదివారం 21 జూన్ 2026

4 పేజీలు





## సీఎం బాబు చిత్రపటానికి పాలాభిషేకం



● కూటమి ప్రభుత్వం సేవలు పై హర్శించిన ప్రజా ధ్వనులు

చిన్నగొట్టిగల్లు జూన్ 20 మనం న్యూస్: రైతన్నల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం సేవలను కొనియాడుతూ టిడిపి మండలాధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శనివారం చిన్నగొట్టిగల్లు స్థానిక విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ కూటమి హయాంలో రైతన్నలే రారాజులన్నారు. రైతు బాగుంటేనే రాజ్యంలో ప్రజలందరూ బాగుంటారని అన్నారు. అలాంటి రైతన్నల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి రైతు పక్షపాతిగా రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందన్నారు. క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివ కుమార్ మాట్లాడుతూ చెరువులకు కాలువలను తవ్వించి రైతులకు సాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నాని దేనని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసి అభివృద్దే లక్ష్యంగా రైతన్నలందరికీ సబ్సిడీ పథకాలను అందించారని అన్నారు. సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి మాట్లాడుతా ప్రజలందరూ సంక్షేమ పథకాలను సద్వినియం చేసుకొని ఆర్థిక అభివృద్ధిని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు



## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్

# జిల్లాస్థాయి మొదటి విడత కార్యక్రమం

### అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలో 165689 మంది లబ్ధిదారులకు రూ.111 కోట్లు జమ

● పాల్గొన్న జిల్లా కలెక్టర్

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది : ఆధునిక సాంకేతికత వినియోగంతో రైతులకు అధిక లాభాలు అందేలా చర్యలు : నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ వడమాల పేట, జూన్ 20, మనం న్యూస్:రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం సాయంత్రం వడమాలపేట మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ 2026-27 మొదటి విడత జిల్లాస్థాయి కార్యక్రమంలో స్థానిక నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000ల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.6,000లు, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.14,000లు అందజేస్తోందని తెలిపారు.026-27 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తొలి విడతగా పీఎం కిసాన్ కింద రూ.2,000లు, అన్నదాత సుఖీభవ కింద రూ.5,000లు కలిపి మొత్తం రూ.7,000లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా లక్షా 165689 వేల మంది రైతులకు సుమారు రూ.111 కోట్ల మేర నిధులు జమ కానున్నాయని తెలిపారు. ఇటీవల మామిడి రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించిందని పేర్కొన్నారు. మామిడి ధరలు తగ్గిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రైతులతో ప్రత్యక్షంగా చర్చించి, గత ఏడాది మాదిరిగానే కిలోకు అదనంగా రూ.4 ప్రోత్సాహకాన్ని ప్రకటించారని తెలిపారు. దీనివల్ల రైతులకు గణనీయమైన ఊరట లభిస్తుందని అన్నారు.



ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా, ఎరువులను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ఏపీఏఐఎంఎస్ (APAIMS) యాప్ ద్వారా యూరియా పంపిణీ జరుగుతోందని, ప్రారంభ దశలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిష్కరించామని తెలిపారు. చిన్న, సన్నకారు రైతుల సౌలభ్యం కోసం ఒక ఎకరం లోపు సాగు చేస్తున్న వారికి ఒకేసారి మూడు బస్తాల యూరియా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ-క్రాప్ నమోదు లేదా పట్టాదార్ పాస్‌బుక్ లేని సాగుదారులు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, భూమిని సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా చర్యలు

2లో

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధులు రైతుఖాతాలో జమ: నరసింహా యాదవ్

ములకలచెరువు జూన్ 20 మనం న్యూస్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు.శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాలో జమ సందర్భంగా అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మార్కెట్ యార్డులో నిర్వహించిన “అన్నదాత సుఖీభవ –పియం కిసాన్ నిధుల జమ” కార్యక్రమంలో ముఖ్య అతధిగా తెలుగు దేశం పార్టి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా పిఎం కిషన్ పథకం,అన్నధాత సుఖీభవా కింద తంబాలపల్లి నియోజకవర్గానికి సుమారు 43,330 రైతులకు 29.25 కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రైతులు కష్టాల్ని నష్టాన్ని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,యువనాయకులు లోకేష్ బాబు లు,రాష్ట్రంలోసంక్షేమం,అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో జరుగుతోందన్నారు.రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, రాష్ట్ర టీడీపీ



కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ ,అన్నమయ్య జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పూజారి సురేంద్ర యాదవ్, జనసేన పోతులసాయినాథ్ కూటమి నాయకులు, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి తొలి విడతగా రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ.3,125.47 కోట్లు విడుదల చేయడం రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5వేల,కేంద్ర ప్రభుత్వం పియం కిషాన్ ద్వారా రూ.2వేలఏడాదికి రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తూ రైతు కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు కట్టుబడి ఉందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ పురోగతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖఅధికారులు,నాయకులు మధుకర్, అధికారి దేవేంద్ర, రామచంద్ర , భరత్ నాయక్,శంకర , మొఘల్ భావజన్, జగడం అనిల్, తోట చంద్రమోహన్, రోహిత్ కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## నారాయణ పాఠశాలలో మిన్నంటిన ముందస్తు యోగా దినోత్సవ సంబరాలు



శ్రీకాళహస్తి, జూన్ 20,మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని నారాయణ స్కూల్ శ్రీకాళహస్తి బ్రాంచ్ నందు ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా సుమారు 250 మంది విద్యార్థులు ఒకేచోట చేరి ఉత్సాహంగా పలు రకాల యోగాసనాలను ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జె.ఈశ్వరయ్య, ఏజీఎం శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పెళ్లకూరు మండలం నుంచి వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కోలా అభిమానులు

శ్రీకాళహస్తి, జూన్ 20,మనం న్యూస్:కోలా అంటే ఒక అభిమానం, ఒక ఆత్మీయత, ఒక నమ్మకం అనే నినాదంతో పనిచేస్తున్న కోలా ఆనందకుమార్‌ను పెళ్లకూరు మండలానికి చెందిన కోలా అభిమానులు ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకంగా విచ్చేసి కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు కోలాను కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కోలా ప్రజలకు మరింతగా సేవచేయాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు వేడుకలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించగా, కోలా తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు అభిమానులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నప్పనాయుడుపేట గ్రామస్తులు పుట్టా భాను ప్రకాష్, కదూరు నాగరాజు, చింతపూడి, మరియు పరిసర ప్రాంతాలకు చెందిన తెల్లగూటి మణి నాయుడు, సాగి జితేంద్రనాయుడు,

## అర్హులందరికి సంక్షేమానిచ్చిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నానిదే...! వైస్ చైర్మన్ వినోద్ కుమార్

● ఎమ్మెల్యే పులివర్తి నాని ని ఘనంగా సన్మానించిన ఏఎంసి వైస్ చైర్మన్ వినోద్ కుమార్



చిన్నగొట్టిగల్లు జూన్ 20 మనం న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, పార్టీలకు అతీతంగా ప్రజలందరికి అందించిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నానికే దక్కుతుందని చంద్రగిరి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ అన్నారు.శనివారం ఎర్రావారిపాలెం మండలం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని ని మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు ఎర్రావారిపాలెం మండలాల్లో రైతన్నల బీడు భూములను సాగులోకి తెచ్చేలా,వారి వ్యవసాయ అభివృద్ధి కోసం, వృధాగా పోతున్న వర్షపు నీటిని,చెరువులకు మళ్ళించేలా, కాలువలును తవ్వించి, అన్నదాతలకు అండ నిలిచింది ఎమ్మెల్యే పులివర్తి నాని మాత్రమేనని అన్నారు.గ్రామీణ ప్రాంతాలల్లో పాడి పరిశ్రమలను అభివృద్ధి చేసేలా పశు సంరక్షణల కోసం మిని గోకులం షెడ్ లను మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నానికి మాత్రమే దక్కుతుందన్నారు.ఏ ఎమ్మెల్యేకి సాధ్యం కానీ రీతిలో... తలకోన ఆలయ పునర్ నిర్మాణంతో ఎర్రావారిపాలెం మండల శాశ్వత అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఘనత కీర్తి మన ఎమ్మెల్యే పులివర్తి నానికి మాత్రమే దక్కుతుందన్నారు.



## మానవ హక్కుల పరిరక్షణ కోసం తిరుపతి వైఎస్ఆర్సిపి ర్యాలీ

● సాయికుమార్ కి న్యాయం జరగాలి

తిరుపతి,జూన్ 20,మనం న్యూస్:సాయికృష్ణకు న్యాయం చేయాలని, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని, మానవ హక్కుల పరిరక్షణ కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో భారీ ర్యాలీ నిర్వహించబడింది.అనంత వీధి నుండి బజారు వీధి మీదుగా హథీరాంజీ మఠం ఆఫీసు (గాంధీ రోడ్) వరకు జరిగిన ఈ ర్యాలీలో వైసీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఒక తల్లి కన్నీటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, సాయికృష్ణ ఘటనపై నిజాలు వెలుగులోకి రావాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మానవ హక్కుల

2లో

## తిరుపతి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్వుల పంపిణీ: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్,

తిరుపతి, జూన్ 20,మనం న్యూస్:తిరుపతి జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆధునీకరించే దిశగా జిల్లా యంత్రాంగం కీలక అడుగు వేసింది. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి జె. వసంతా బాయి తో కలిసి జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ (విద్యుత్) స్టవ్వులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం గురించి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, మాట్లాడుతూ, గ్యాస్ సిలిండర్ల లభ్యతతో సంబంధం లేకుండా, త్వరితగతిన, సురక్షితమైన వాతావరణంలో అంగన్‌వాడీ పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని వండి వడ్డించేందుకు ఈ ఇండక్షన్ స్టవ్వులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. పర్యావరణహితమైన, పొగలేని వంట గదుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని అన్ని కేంద్రాలకు వీటిని అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ముఖ్య అతిథులు మరియు భాగస్వామ్యం:ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీమతి



వసంతా బాయి, డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీమతి రోహిణి బాయి, ఇతర ముఖ్య అధికారులు మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధిదారులైన అంగన్‌వాడీ కార్యకర్తలకు కలెక్టర్ గారు స్వయంగా ఇండక్షన్ స్టవ్వులను అందజేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం వల్ల వంట చేయడం మరింత సులభతరం అవుతుందని, సమయం ఆదా అవుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.




## జిల్లాస్థాయి మొదటి విడత కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామని తెలిపారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించి, వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వాణిజ్య, ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు.మామిడి సాగు చేసే రైతులు ఫ్రూట్ కవర్ల వినియోగం ద్వారా పండ్ల నాణ్యతను మెరుగుపరచి అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని సూచిస్తూ, తక్కువ వ్యయంతో మెరుగైన దిగుబడులు సాధించేందుకు సహజ వ్యవసాయ పద్ధతులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అధిక దిగుబడి ఇచ్చే వరి వంగడాలను ఎంపిక చేసుకుని సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలతో పాటు మామిడి రైతులకు ప్రత్యేక సహాయం, వ్యవసాయ యంత్రీకరణ, యూరియా, డీఏపీ ఎరువులను సకాలంలో సరఫరా వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాడి రైతులకు పశువైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్), తుంపర్ల సేద్యం (స్ప్రింక్లర్ ఇరిగేషన్) పథకాల కింద 90 శాతం వరకు సబ్సిడీ అందజేస్తూ నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.నగరి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగంతో రైతులకు అధిక లాభాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసారైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచి వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందుతోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రానున్న రోజుల్లో వ్యవసాయం పండుగ వాతావరణాన్ని సంతరించుకొని లాభసాటి వ్యాపారంగా మారుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణ కోసం తిరుపతి వైఎస్ఆర్సిపి ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ప్రజలు, యువత, మహిళలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మాజీ మేయర్ శిరీష్,రాష్ట్ర నాయకులు,డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో నందమూరి మోక్షజ్ఞ



తిరుమల, జూన్ 20,మనం న్యూస్: తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నందమూరి మోక్షజ్ఞ. నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ శనివారం ఉదయం వీఐపీ, విరామ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు.సందర్భంగా తన కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర, దేశ ప్రజలు క్షేమంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## టీటీడీలో ఇంధన పొదుపు పాటించండి-తిరుమల జేఈవో కార్యాలయాన్ని అలిపిరికి తరలించండి

- ప్రభుత్వానికి, టిటిడి కి కుప్పాల గిరిధర్ కుమార్ విజ్ఞప్తి




తిరుపతి, జూన్ 20,మనం న్యూస్ : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆశయాలకు అనుగుణంగా ఇంధన పొదుపు పాటిస్తూ, తిరుమలపై రద్దీ ఒత్తిడి తగ్గిస్తూ జె ఈ ఓ కార్యాలయాన్ని తిరుమల నుంచి తిరుపతి అలిపిరికి తరలించాలని తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో టీటీడీకి , ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీవారి దర్శనానికి ఒక్కరోజు ముందు తిరుమలకు చేరుకుని మరుసటి రోజు దర్శనానికి సిఫార్సు లేఖలు సమర్పించే ప్రక్రియ తిరుపతి అలిపిరి వద్ద నిర్వహించడం ద్వారా ,అలిపిరి చెక్ పాయింట్ వద్ద ట్రాఫిక్ సమస్యను, ఘాట్ రోడ్డుపై వాహనాల రద్దీని, తిరుమలలో భక్తుల తాకిడిని తగ్గిస్తూ ఇతర వనరుల పొదుపును పాటించే అత్యంత అద్భుతమైన ఈ ఆలోచనలను ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.

రోజూ సుమారు 1000 వాహనాలను తిరుమల కొండ పైకి వెళ్లకుండా నిరోధించవచ్చు.

భక్తులు సిఫార్సు లేఖలను తిరుపతి లో సమర్పించి ఇక్కడి ఆలయాలను సందర్శించవచ్చు.

చిన్న మార్పుతో అందరికి ప్రయోజనాలు కలిగే ఈ విధానాన్ని టిటిడి చైర్మన్,టిటిడిఈఓ, తిరుమల జేఈవో, పాలకమండలి సభ్యులు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు

## వెదురుకుప్పం మండల అధ్యక్షులుగా గురుసాల కిషన్ చంద్




వెదురు కుప్పం. మనం న్యూస్ జూన్ 20: వెదురుకుప్పం: వెదురుకుప్పం మండల అధ్యక్షులు గా గురుసాల కిషన్ చంద్ ను నియమిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. .మండలంలోని తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ చంద్ మాట్లాడుతూ మండల అధ్యక్ష పదవి తమకు ఇవ్వడం బాధ్యత పెంచిందన్నారు. తన మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను క్రమశిక్షణ తో బాధ్యతాయుతంగా పనిచేసి పార్టీ ప్రతిష్ఠత పెంచి ఆదర్శవంతంగా టిడిపిని బలోపేతం చేయడానికి మరింత కృషి చేస్తానని అన్నారు. జీ.డి. నెల్లూరు నియోజకవర్గంలో ఆయన తండ్రి కీ శే గురుసాల వెంకటస్వామి టీడీపీ అభివృద్ధి కి 30 సంవత్సరాలు పనిచేశారని గుర్తు చేశారు. తాను ఎన్నారై టిడిపి సభ్యునిగా ఉన్న నేపథ్యంలో ఉత్తర అమెరికాలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 2021 వ సంవత్సరం నుంచి జీడి నెల్లూరులో ప్రత్యక్ష రాజకీయాల్లో కి వచ్చి బాదుడే బాదుడు,ఇదేమి ఖర్మ మన రాష్టానికి,యువగళం పాదయాత్ర,, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్, ఓటర్ వేరిఫికేషన్, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్, భారీ స్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదు తదితర కార్యక్రమాలని విజయవంతం గా నిర్వహించారు. అదే విధంగా నియోజకవర్గంలో పలు ఆలయాల నిర్మాణాలకు, ఆర్థిక సాయం చేశారు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యే డా థామస్ గెలుపు కోసం విశేష స్థాయిలో పనిచేసారు. గురుసాల కిషన్ చంద్ పూరము నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, నియోజకవర్గం ఎన్నారై కోఆర్డినేటర్ మరియు నియోజకవర్గ యువత అధ్యక్షులు వంటి పదవుల్లో పార్టీకి సేవ చేశారు. టిడిపి అధిష్టానం తనపై నమ్మకం తో ఇచ్చిన పదవి కి వందశాతం న్యాయం చేస్తానని చెప్పారు. మండల పదవి ఇచ్చి గుర్తింపు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి, మంత్రి నారా లోకేష్ వారికి,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ వారికి, స్థానిక ఎమ్మెల్యే డా వి.యం థామస్ వారికి, జిల్లా అధ్యక్షులు షణ్ముగ రెడ్డి కి మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. గురుసాల నియామకం పై మండలం లో నూతన ఉత్సహం తో కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకున్నారు.

# చిత్తూరు జిల్లా అంతటా “పల్లెనిద్ర” కార్యక్రమం చేపట్టిన జిల్లా పోలీసులు

- సమాజంలో అంశాలపై పల్లె పల్లెకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు.



చిత్తూరు జూన్ 20 మనం న్యూస్: చిత్తూరు జిల్లాలో సమాజంలో జరుగుతున్న వివిధ అంశాలపై చిత్తూరు జిల్లా పోలీసులు గ్రామాలకు వెళ్లి అవగాహన కల్పించడంలో భాగంగా పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, జిల్లా అంతటా పోలీసులు గ్రామాల నందు “పల్లెనిద్ర” కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.గ్రామీణ ప్రాంత ప్రజల భద్రత, అవగాహన, పోలీసు–ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు.పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా పోలీసులు ప్రజలకు “ధైర్య–స్పర్శ” కార్యక్రమం గురించి వివరిస్తూ పోలీసులే కాకుండా మీ ప్రాంతంలో అలాంటి ప్రదేశాలు ఉన్నట్టు గుర్తించిన పోలీసులకు తెలియజేయవచ్చునని తెలిపారు. మహిళలు చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాల నివారణ, బాధితులు ఎదుర్కొనే పరిస్థితులు, ఫిర్యాదు చేసే విధానం, అలాగే తక్షణ సహాయం పొందే మార్గాలపై వివరించారు. సైబర్ క్రైమ్స్ విషయంలో సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు, మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, కుటుంబ పరమైన నష్టాలను వివరిస్తూ యువత మత్తుకు దూరంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక సమస్యలపై స్పష్టతనిస్తూ, చట్టబద్ధమైన వయస్సు అనంతరమే వివాహం జరగాలని ప్రజలకు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.

అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, ఆధారాల సేకరణలో కలిగే ప్రయోజనాలను వివరించారు. పోలీసు–ప్రజల మధ్య నమ్మకం, సహకారం పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే నేరరహిత సమాజం సాధ్యమవుతుందని తెలియపరిచారు.ప్రజల భాగస్వామ్యం, పోలీసుల నిరంతర కృషి ద్వారా గ్రామాలను మరింత సురక్షితంగా, శాంతియుతంగా మార్చడమే “పల్లెనిద్ర” కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని పోలీసులు స్పష్టం చేశారు.

## బి.సి రిజర్వేషన్లకు సుప్రీం మార్గదర్శకాలే

# ప్రామాణికం డెడికేటెడ్ కమిషన్

- రాజీవ్ రంజన్ మిశ్రా
- బి సి రిజర్వేషన్ల పై సమగ్ర అధ్యయనం చేస్తూ వినతుల స్వీకరణ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, జూన్ 20 మనం న్యూస్: స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల (బిసి) రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అధ్యాయం నిర్వహిస్తుందని, చైర్మన్ డెడికేటెడ్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. శనివారంవారం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు బీసీ సంక్షేమ శాఖ వారి ఆధర్వంలో స్థానిక సంస్థలు వెనుకబడిన తరగతులు రిజర్వేషన్ల పై అధ్యయనం, స్వీకరణ సంబంధించి చైర్మన్ డెడికేటెడ్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా బీసీల సంఘాల నాయకులు నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, జిల్లా జెడ్పి సీఈఓ రవి ప్రకాష్, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, డి.పి.ఓ సుధాకర్, బీసీ సంక్షేమ అధికారి రబ్బానీ భాష లతో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ,స్థానిక సంస్థల్లోవెనుకబడిన తరగతుల (బిసి) రిజర్వేషన్ లకు సంబంధించి సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అధ్యయనం నిర్వహిస్తుందని తెలిపారు. కమిషన్ ప్రధాన ఉద్దేశం వెనుకబడిన తరగతుల వారి అభిప్రాయాలు సమస్యలు, సూచనలు మరియు వినతులు స్వీకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అంతకుమునుపు స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా బీసీ సంక్షేమ అధికారులతో కమిషన్ విధివిధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డి ఆర్ ఓ కే మోహన్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీల జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు మరియు స్థానిక సంస్థల్లో వారికి దక్కుతున్న రాజకీయ ప్రాతినిధ్యంపై సమగ్ర సమాచారాన్ని సేకరిస్తోంది.స్థానిక సంస్థలలో బీసీలకు తగిన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో అమలు చేస్తున్నట్లే స్థానిక ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు పొడిగించాలని పలు కార్పొరేషన్లు, కుల సంఘాల నాయకులు కమిషన్‌కు వినుతలు అందజేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన డేడికేటెడ్ కమిషన్ విధానాలు అనుసరిస్తుందన్నారు. వాస్తవ ఆధారాలతో కూడిన సమాచార సేకరించడం అత్యంత ముఖ్యమన్నారు. గడిచిపోయిన పరిస్థితులు ఆధారంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులను ప్రతిబింబించే సమాచారాన్ని స్వీకరించేందుకు జిల్లా, మండల, మున్సిపాలిటీ స్థాయిలో విస్తృత పర్యటనలు కమిషన్ నిర్వహిస్తుందని తెలియజేశారు. వివిధ కుల సంఘాలు, సామాజిక వర్గాలతో ప్రత్యేకంగా సమావేశమై వారి సామాజిక, ఆర్థిక సమస్యలు, కుల ధృవీకరణ పత్రాలుకు సంబంధించిన ఇబ్బందులు తదితర అంశాలపై అభిప్రాయాన్ని సేకరిస్తునామని తెలిపారు. ఈ సమాచారం అంతా కమిషన్ నివేదిక ప్రామాణికం ఆధారంగాఉపయోగపడుతుందన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ, సంక్షేమ శాఖ అధికారులు కమిషనర్లు ఇతర సంబంధించిన అధికారులతో కూడా విస్తృతంగా చర్చించి అవసరమైన సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. ఈ సమీక్షలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేస్తామని కమిషన్ తెలియజేశారు. జిల్లాలో వన్నె కుల క్షత్రియ, రజక, కురబ, కులాల సమస్యలు అధిక సంఖ్యలో ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు4.30,000 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు ఇటీవల 2021సర్పంచ్ రిజర్వేషన్లు 181 మంది సర్పంచులు బిసి రిజర్వేషన్ ద్వారా ఎన్నిక కావడం జరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. వివిధ పంచాయతీలలో2021 గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు మెంబర్లగా సుమారు 2500 మంది గెలుపొందారని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తూ సమాచారంను చైర్మన్ డెడికేటెడ్ కమిషన్ సేకరిస్తుందన్నారు. జిల్లాల వారిగా అందిన వినతులు, సూచనలు, అభిప్రాయాలను సమగ్రంగా పరిశీలించి నివేదికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## తిరుపతిలో కల్తీ ఆహారం, కుళ్ళిన

# మాంసం విక్రయాలపై సమగ్ర విచారణ జరపాలి


- జిల్లా కలెక్టర్‌కు సీపీఎం, సీపీఐ నాయకుల వినతి.



తిరుపతి జూన్ 20 మనం న్యూస్:తిరుపతి నగరంలో వరుసగా వెలుగులోకి వస్తున్న కల్తీ ఆహారం, నాసిరకం మాంసం, చేపల విక్రయాల ఘటనలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొంటూ సీపీఎం, సీపీఐ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ ఆహార మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి. సుబ్రహ్మణ్యం, సీపీఐ నగర కార్యదర్శి జె. విశ్వనాథం, సీపీఎం నగర కార్యదర్శి కె. వేణుగోపాల్ మాట్లాడుతూ గత పది రోజులుగా తిరుపతి నగరంలో వరుసగా బయటపడుతున్న ఘటనలు ఆహార భద్రతా వ్యవస్థ వైఫల్యాన్ని బట్టబయలు చేస్తున్నాయని అన్నారు. పి.పి. చావడిలో నెలల తరబడి నిల్వ ఉంచిన మేక తలలు, కాళ్లు, మేక మాంసం కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లడం, ఎస్వీ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద కుళ్లిపోయిన ఆహార పదార్థాలను వండి విక్రయించడం, చేపల మార్కెట్‌లో కుళ్లిపోయిన చేపలు, పురుగులు పట్టిన చేపలను విక్రయించడం, తాజాగా కేఎఫ్‌సీలో నాసిరకమైన ఆహార పదార్థాలు, కుళ్లిన మాంసం బయటపడడం వంటి ఘటనలు ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయని పేర్కొన్నారు.ఆహార భద్రతా శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు ఎక్కడ తనిఖీలు నిర్వహించినా గుట్టలుగా కుళ్లిపోయిన ఆహార పదార్థాలు బయటపడుతున్నాయని, ఇది విడివిడిగా జరిగిన ఘటనలు కాకుండా నగరవ్యాప్తంగా విస్తరించిన కల్తీ ఆహార మాఫియా కార్యకలాపాలకు నిదర్శనమని అన్నారు. తిరుపతికి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు వస్తుంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తిరుపతిలో జరుగుతున్న కల్తీ ఆహారం, నాసిరకం మాంసం విక్రయాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా జోక్యం చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని ఆదర్శప్రాయమైన శిక్షలు విధించాలని కోరారు.జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కల్తీ ఆహారం, నాసిరకం మాంసం విక్రయాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించాలని సీపీఎం, సీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా పరిగణిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కల్తీ ఆహారం, నాసిరకం మాంసం విక్రయాలపై సమగ్రమైన విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య రక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యురాలు పి బుజ్జి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు బి. పవిత్ర, కె. తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం – సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం!

- అన్నదాతకు అండగా ప్రభుత్వం... రాయచోటికి అభివృద్ధే ఎజెండా
- సంక్షేమం – సాగునీరు – సమగ్రాభివృద్ధితో రాయచోటి రూపురేఖలు మారుస్తాం
- ప్రజా సంక్షేమం – మౌలిక వసతుల అభివృద్ధితో రాయచోటిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం




అధికారుల సమన్వయం – ప్రజల సహకారంతో అభివృద్ధిలో రాయచోటి ముందంజరాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మరియు జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిఅన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులను వ్యవసాయ పెట్టుబడులకు రైతన్నలు సమర్థవంతంగా వినియోగించుకోవాలివరి సాగును తగ్గించి నీటి పొదుపు చేసే మైక్రో ఇరిగేషన్ విధానాలు,ఉద్యాన పంటలను రైతులు చేపట్టాలిరైతు సంక్షేమం, సాగునీరు, సమగ్ర అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం. అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మరియు జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని సాయిశుభ కళ్యాణ మండపంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో.. పండుగ వాతావరణంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమం ద్వారా గత ఏడాది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో సుమారు 60 లక్షల మంది రైతులకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఈ విడతలో రాయచోటి నియోజకవర్గంలోని సుమారు 34 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.18 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు.రైతు పెట్టుబడి భారం తగ్గించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, యూరియా సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్, ఎస్సీ–ఎస్టీలకు 90 శాతం, బీసీలకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. గత రెండేళ్లలో రైతాంగానికి అనేక ప్రయోజనకర పథకాలు అమలు చేశామని, రైతుల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని తెలిపారు.జలధార పథకం ద్వారా చెరువులు, కాలువలు, నీటి వనరులను అనుసంధానం చేసి భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా



## నూతన అర్బన్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బిస్మిల్లా ఆటోయూనియన్ నాయకులు.

పీలేరు జూన్ 20మనం న్యూస్: పీలేరు అర్బన్ పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన సిఐ వెంకటేశ్వర్లను ఐఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి షేక్ బోదేషావలి ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు శనివారం సీఐని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగాబోదేశావల్లి పీలేరులో ఆటో సమస్యలపై సిఐకి విన్నవించారు. సమస్యలు విన్న సిఐ వెంకటేశ్వర్లు ఆటోచోదకులు తప్పకుండావాహన పత్రాలుకలిగిఉండాలని మద్యం సేవించి,అతి వేగంగాఆటోలు నడపరాదనివాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు సమయమనం పాటించాలని సూచించారు. పీలేరులోనే అన్నిఆటో యూనియన్ నాయకులతో త్వరలో ఒక సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడదామని హామీ ఇచ్చారు. ఆటోలు నడిపేటప్పుడు రోడ్డు ప్రమాదాలు గురికాకుండా కుటుంబ సభ్యులను మనసులో ఉంచుకొని నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిస్మిల్లా ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు అక్తార్ ఇబ్రహీం, ఉపాధ్యక్షులు పట్నం వేణు, హరినాథ్ బాలాజీ, యువలాయర్లు మధుసాహమ్మద్, రఫీ సాయి,నాయకులు జలీల్ సాబ్ ఎల్లయ్య హరిబాబు మీసాల శీను, శంకర నాయక్, వెంకటరమణ ఏటీఎం తదితరులు పాల్గొన్నారు.

## డా. వైఎస్సార్ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలు

తిరుపతి , జూన్ 19, మనం న్యూస్:స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (SAAP) ఆదేశాల మేరకు, డా. వై.ఎస్.ఆర్ స్పోర్ట్స్ స్కూల్, కడపలో 2026-27 విద్యా సంవత్సరానికి 4వ, 5వ మరియు 6వ తరగతుల ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలు 23-06-2026 తేదీన S.V. యూనివర్సిటీ గ్రౌండ్, తిరుపతిలో నిర్వహించబడనున్నాయి.

అభ్యర్థులకు సూచనలు:ఆన్‌లైన్ దరఖాస్తుల ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులు ఉదయం 8:00 గంటలకు ఎంపిక కేంద్రానికి హాజరు కావలెను.అభ్యర్థులు కింది ఒరిజినల్ ధృవపత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలి: ఆధార్ కార్డుఆన్‌లైన్ జనన ధృవీకరణ పత్రం (ఫారం-5) స్టడీ సర్టిఫికెట్లుఆన్‌లైన్ దరఖాస్తులో సమర్పించిన ఇతర సంబంధిత పత్రాలు

ఎంపిక ప్రక్రియలో భాగంగా:ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలనప్రాథమిక వైద్య పరీక్షలు


మోటార్ ఎబిలిటీ (శారీరక సామర్థ్య) పరీక్షలువైద్య పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు మాత్రమే మోటార్ ఎబిలిటీ పరీక్షల్లో పాల్గొనే అవకాశం కల్పించబడుతుంది. షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థుల తల్లిదండ్రులు/సంరక్షకులు తమ పిల్లలను నిర్ణీత తేదీ, సమయానికి ఎంపిక పరీక్షలకు హాజరు పరచాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు.మరింత సమాచారం కోసం సంప్రదించవలసిన నంబర్లు:గోపి, జూడో కోచ్, DSA, తిరుపతి: 9059606346హిందుజా, రెస్ట్‌లింగ్ కోచ్, DSA, తిరుపతి: 7095636012

## పూతలపట్టు అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం!




పూతలపట్టు జూన్ 20మనం న్యూస్:పూతలపట్టులో ఉన్న అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు శనివారం అక్షరాభ్యాసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ హాజరయ్యారు. అనంతరం అంగన్వాడి పిల్లల చేత పలక వలపం ఇచ్చే వారి చేత అక్షరాభ్యాసం చేయించారు. అనంతం పూతలపట్టు మండలంలోని 63 అంగన్వాడి కేంద్రాల సంబంధించి ఇండక్షన్ స్టవ్ వాటితో పాటు వంట పాత్రలు కూడా ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం కొద్దిసేపు అంగన్వాడి పిల్లల చేత చెప్పిన కథలను పాతాలను ఓపికగా విన్నారు. పిల్లలు సంతోష పెట్టడం కోసం ఆడుకోవడం కోసం గత పరికరాలు గోడ మీద వేసిన బొమ్మలు చాలా అద్భుతంగా ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారుఇచ్చారు. ఇదేవిధంగా అంగన్వాడి కార్యకర్తలు కూడా పిల్లలకు ఆటలు పాటలురాయడం చదవడం అన్ని చక్కగా పక్కన కూర్చోబెట్టుకుని చెప్పించాలని ఆయన వాళ్లకి సూచించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పిల్లల ఆడుకునేందుకు గోడ బొమ్మలు టీవీలో చాలా చక్కగా ఉందని ఆయన అభినందించారు. అంగన్వాడి కేంద్రం పరిసరాలు బాగుందని ఆయన అభినందించారు. ఆయనతోపాటు సి,డి,పి,ఓ, ఐరాల ప్రాజెక్టు ఆఫీసర్ నిర్మల , మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దొరబాబు చౌదరి , మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి, తెలుగుదేశం నాయకులు గుంటూరు మురళి,పూతలపట్టు మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి, కార్యదర్శి చంద్రమౌళి, బూత్ కమిటీ ప్రెసిడెంట్ చరణ్, వైస్ ప్రెసిడెంట్ భానుచందర్, టిడిపి నేత నేతాజీ, అంగన్వాడి టీచర్ సుహాసిని, మంజుల, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగశాల పరిశుభ్రత నిర్లక్ష్యం.. ల్యాబ్ టెక్నీషియన్ ఆరోపణలు



రామసముద్రం, జూన్ 20 మనం న్యూస్ : రామసముద్రం మండలంలోని చెంబకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రయోగశాల పరిశుభ్రతను నిర్లక్ష్యం చేస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ టి. నాగేంద్రబాబు ఆరోపించారు. గత 25 రోజులుగా ప్రయోగశాలను శుభ్రం చేయకపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని తెలిపారు. ప్రయోగశాలను శుభ్రం చేయాలని, అలాగే ప్రయోగశాలకు కేటాయించిన టాబ్లెట్‌ను జారీ చేయాలని మెడికల్ ఆఫీసర్, డీడీఓ డా. బి. నాగరాజ్‌కు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. అయితే, ఈ నెల 18న తాను ప్రయోగశాలలో విధులు నిర్వహిస్తుండగా ఎలాంటి కారణం లేకుండా డా. నాగరాజ్ తనను అసభ్యకరమైన పదజాలంతో దూషించారని ఆరోపించారు. శనివారం ప్రయోగశాల గది తలుపు తెరిచి లోపలికి వెళ్లిన సమయంలో తీవ్రమైన దుర్వాసన కారణంగా తాను స్పృహ కోల్పోయినట్లు తెలిపారు. తాను మధుమేహం, అధిక రక్తపోటుతో బాధపడుతున్నానని, మూత్రనాళాల కలుషితంతో ఏర్పడిన ఇన్‌ఫెక్షన్ కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. తన తప్పు ఏమీ లేకపోయినా, డా. బి. నాగరాజ్ ఉద్దేశపూర్వకంగా అటెండెన్స్ రిజిస్టర్‌లో తనకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు నమోదు చేశారని నాగేంద్రబాబు ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ఉపాధి హామీ పథకం పనులను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎల్డీవో



కలికిరి జూన్ 20 మనం న్యూస్ :ఉపాధి హామీ పథకం, జలధార పనులలో భాగంగా కలికిరి మండలం మునేళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మంజూరైన సప్లై ఛానల్ పనులను పీలేరు డీఎల్డీవో లక్ష్మీపతి శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సప్లై ఛానల్ పనుల నాణ్యత ను పరిశీలించారు. ఉపాధి హామీ కూలీ లతో సంభాషించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ వేతన బకాయిలపై ఆరా తీశారు. పనులను నాణ్యత తో చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భానుమూర్తి రావు మరియు టిఏ, ఫీల్డ్ అసిస్టెంట్ లు హాజరయ్యారు.

## వరసిద్ధిని సన్నిధి కాణిపాకం లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర



పూతలపట్టు జూన్ 20 మనం న్యూస్ :శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనలమేరకుస్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం అతిథి గృహం నందు దేవస్థానం చైర్మన్ మణి నాయుడు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ దేవస్థానం సిబ్బందితో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరంర్యాలీగా బయలుదేరి ఆలయ మాడా వీధులు, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో తిరిగి ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ పై పారిశుధ్యం పై భక్తులకు షాపుల వారికి తోపుడు బండ్లు వారికి, అవగాహన తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, హరి మాధవరెడ్డి, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ ఏ.ఈలు, శానిటరీ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర



పుత్తూరు జూన్ 20 మనం న్యూస్:ప రిశుభ్రతే బంగారు భవితకు పునాది అని డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో శనివారం రోజు ఆపరేషన్ క్లీన్ స్వీప్ అనేటటువంటి నినాదంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు కళాశాల రహదారులను, తరగతిగదులను, సెమినార్ హాళ్లను పరిశుభ్రం చేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, హాస్టల్ లు అన్ని పారిశుధ్య కార్యక్రమాలను విరివిగా చేపడుతున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు.. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పౌరుల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది అని గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ వెంకట కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య, డాక్టర్ సామ్సన్ రాజు, ఎన్సిసి అధికారి డాక్టర్ ఎం. శ్రీనివాసులు,టీ. నరసింహులు,nss బాబురావు, ఫిసికల్ డైరెక్టర్ సూర్యబాబు తదితర అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసు, మోటార్ సైకిల్ చోరీ కేసుల్లో నిందితుడి అరెస్టు

- 6 లక్షల విలువైన బంగారు గొలుసు, మోటార్ సైకిల్ స్వాధీనం.



చిత్తూరు జూన్ 20 మనం న్యూస్:చిత్తూరు పట్టణములోని కట్టమంచి ప్రాంతానికి చెందిన ద్వారకానగర్ లో మే27వతేది ఒక మహిళ మెడలో చైన్ లాక్కొని ఒక దొంగ మోటార్ సైకిల్ పై పారిపోయిన ఘటన చోటుచేసుకుంది. చోరిపై చిత్తూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు బాదితులు ఇచ్చన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెం.63/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించడం జరిగింది.దీనిపై జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు,చిత్తూరుడిఎస్పీజె.వెంకటనారాయణ మార్గదర్శకత్వంలో చిత్తూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ డి.నెట్టికంటయ్య సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది.ఈ దర్యాప్తులో బాగంగా రాబడిన సమాచారం మేరకు చిత్తూరు 1 టౌన్ ఎస్.ఐ ఎం. మారెప్ప సిబ్బందితో కలిసిశనివారం చిత్తూరు పట్టణంలోని గ్రీమ్స్‌పేట శ్మశానం సమీపంలోని ఫారెస్ట్ రోడ్డులో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతను తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఎస్. రాజాదొరై (34) గా గుర్తించారు. విచారణలో అతను చిత్తూరు-1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం.63/2026లో బంగారు గొలుసు లాక్కొన్న కేసులో, అలాగే శ్రీకాళహస్తి-1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం.69/2026 మోటార్ సైకిల్ చోరీ కేసులో తన ప్రమేయాన్ని అంగీకరించినాడు.అదేవిధంగా, నిందితుడు తమిళనాడు రాష్ట్రంలోని పలు మోటార్ సైకిల్ చోరీ కేసుల్లో కూడా నిందితుడిగా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది.నిందితుడి వద్ద నుండి సుమారు 39.800 గ్రాముల బంగారు గొలుసు మరియు ఒక హీరో మోటార్ సైకిల్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ. 6 లక్షలుగా అంచనా వేయబడింది. నిందుతుడిది తమిళనాడు రాష్ట్రం విల్లుపురం తాలూకా, జిల్లా కుచెందిన ఎస్ రాజా దొరై (34)ను అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలకోసం న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.

## ఆర్థిక ప్రగతికు మహిళా సంఘాలు సోపానాలు

- ఏ పి ఎం టి.ధనంజయ రెడ్డి



పుత్తూరు జూన్ 20 మనం న్యూస్ మహిళలు అభివృద్ధి చెందాలంటే మానవ అభివృద్ధి సూచికలపై అవగాహన కలిగి ఉండాలని సెర్ఫ్ సహాయ ప్రాజెక్టు అధికారి టి.ధనంజయ రెడ్డి తెలిపారు. నారాయణవనం మండలం ఎం ఎస్ కార్యాలయం నందు శనివారం ఎం ఎస్ ఈ సి సభ్యులకు ఎంసీఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్ మాడ్యూల్ -2 శిక్షణ సమావేశము రెండవ రోజు నిర్వహించడం జరిగింది. గ్రామ సంఘం వారిగా వచ్చిన ప్రణాళికలను క్రోడీకరించి వాటికి అనుగుణంగా నెలవారి చేయవలసిన కార్యక్రమాలపై వివో ఈసీ సభ్యులకి పూచిస్తాయిలో శిక్షణ కల్పించడం జరిగింది.ఈ సమావేశం లో జండర్ ప్రతిజ్ఞ చేసి సమానత్వం పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత, కుటుంబ, గ్రామాభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర పోషించేందుకు నిర్దేశించిన అభివృద్ధి సూచికలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం టి.ధనంజయ రెడ్డి,సి సి లు నిమ్మి, అరుణ్ కుమార్ రాజేశ్వరి,ఎం ఎస్ అధ్యక్షులు పి. రామతులసి,విఓఏలు, వి ఓ అధ్యక్షురాల్లు, ఎం ఎస్ ఈ సి సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన, ఎఎస్పీ ఆపరేషన్స్ ఎస్. షాను



చిత్తూరు జూన్ 20 మనం న్యూస్: “స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్”ప్రతి మూడవ శనివారం కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ షాను ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి సిబ్బందిచే స్వచ్ దివస్ పై ప్రతిజ్ఞ చేయించారు.మంచి పరిసరాలు మంచి ఆలోచనలకు దారితీస్తాయి. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలి” అని పోలీసు సిబ్బందికి అడిషనల్ ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయ ఏ.ఓ నాగాభూషనమ్మ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రోత్సాహ బహుమతిని అందించినపూర్వ విద్యార్థులకు సన్మానం



పూతలపట్టు జూన్20 మనం న్యూస్:పూతలపట్టు మండలంలోని పి కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందురెండు గదులకు 1.3 లక్షల రూపాయలు వెచ్చించి పెయింటింగ్ చేయించిన పూర్వం విద్యార్థులకు శనివారం సన్మానం చేశారు. పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ చెందిన మనోహర్ కి సన్మానం స్కూల్ తరపున చేయించారు. అదేవిధంగా 2025- 2026 స్కూల్లో పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం మార్కులుసాధించిన జై కిషోర్ కి 14 వేల రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన కుందన 8500 రూపాయలుతృతీయ స్థానం ప్రసన్నకు 5700 ప్రోత్సాహ బహుమతిని వారికి విద్యాశాఖ అధికారి వాసుదేవన్ మధుసూదన్ చేతుల మీదుగా అందించారు. స్కూలుకి సహాయం అందించిన దాతకు ప్రధానోపాధ్యాయుడు గోపి నీ అభినందించారు. వారితో పాటు అధ్యాపకులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగి రమణ మరణం తీరని లోటు

- భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డినియోజకవర్గఇంచార్జినిసార్ అహ్మద్



రామసముద్రం జూన్ 20 మనం న్యూస్ :మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండల కేంద్రంలో ని చెక్ పోస్ట్ లో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పల్లె పాటి వెంకటరణ గారి రమణ గుండె పోటుతో మరణించారు ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త నిసార్ అహ్మద్, మండల వైసీపీ నాయకులు ఘననివాలర్పించారు,రమణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు రెడ్డెప్ప, పుంగనూరు మాజీ మునిసిపల్ చైర్మన్ నాగభూషణం, రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శులు వి.ఎస్. రెడ్డి, రఘునాథ రెడ్డి, , మండల కన్వీనర్ కేశవ రెడ్డి, ఎంపిపి రమణా రెడ్డి, అక్కుల్ రెడ్డి జయరామిరెడ్డి,స్టేట్ వైసీపీ పార్టీ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న,భాస్కర్ గౌడ్,దొడ్డి పల్లె ఆనంద, నియోజకవర్గం బిసి నాయకులు తిమ్మయ్య,ఉదయ్ శంకర్ రెడ్డి, బుడ్డారెడ్డి,మండల వైసీపీ మైనారిటీ అధ్యక్షులు సర్దార్ బాషా, ఎంపిటీసీ మస్తాన్, దర్బన్ గౌడ్,యూత్ వింగ్ బాలాజీ కృష్ణప్ప, నారాయణస్వామి, భాస్కర్, శివ,అంబరీష్,శ్రవణ్ కుమార్ రెడ్డి, నడింపల్లె వైసీపీపార్టీ నాయకులు రెడ్డిశేఖర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే స్వచ్ఛతపై అవగాహన కల్పించాలి.



విద్యార్థి దశ నుండే పిల్లలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉందని ప్రముఖులు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్రలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఉపాధ్యాయుల నగర్ నందు పారిశుధ్యం పై నిర్వహించిన అవగాహన ర్యాలీలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ హరి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య తదితరులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందరూ ఆరోగ్యాకరంగా ఉండాలనే సదుద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాలను స్వచ్ఛతపై పాఠశాల స్థాయి నుండే పిల్లలను అవగాహన కల్పిస్తే భావి తరాలను పరిశుభ్రమైన వాతావరణం అందించిన వారం అవుతామని అన్నారు. పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తే పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు చేసినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డిసిపీ దేవి కుమారి, డి. ఈ. లు ప్రసాద్, మహేష్, రాజు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బి.సి.రిజర్వేషన్ల పై అధ్యయనం చేస్తున్నాం

- డెడికేషన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్ ఐఏఎస్).

వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీం కోర్టు నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు డెడికేషన్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేస్తోందని డెడికేషన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్ ఐఏఎస్) తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అమలు, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. నగరపాలక సంస్థ కార్యాలయం, స్వర్ణ వార్డుల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. రిజర్వేషన్లకు సంబంధించిన అన్ని విషయాలను నోటీసు బోర్డుల్లో పొందుపరచాలని తెలిపారు. అలాగే ఇప్పటి వరకు నిర్వహించిన యూనిఫైడ్ సర్వే లో కులాల వారీగా ఉన్న వివరాలను అందుబాటులో ఉంచామని, వాటిని పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు, సూచనలు మరియు వినతులు స్వీకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన డేడికేటెడ్ కమిషన్ విధానాలు అనుసరిస్తుందన్నారు. వాస్తవ ఆధారాలతో కూడిన సమాచార సేకరించేందుకు జిల్లా, మండల, మున్సిపాలిటీ స్థాయిలో విస్తృత పర్యటనలు కమిషన్ నిర్వహిస్తుందని తెలియజేశారు. వివిధ కుల సంఘాలు, సామాజిక వర్గాలతో ప్రత్యేకంగా సమావేశమై వారి సామాజిక, ఆర్థిక సమస్యలు, కుల ధృవీకరణ పత్రాలుకు సంబంధించిన ఇబ్బందులు తదితర అంశాలపై అభిప్రాయాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, తదితరులు ఉన్నారు.

## బి.సి.రిజర్వేషన్లపై అధ్యయనం చేస్తున్నాం

- డెడికేషన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్ ఐఏఎస్)

వెనుకబడిన తరగతుల రిజర్వేషనకు సంబంధించి సుప్రీం కోర్టు నిర్దేశించిన



మార్గదర్శకాల మేరకు డెడికేషన్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేస్తోందని డెడికేషన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్ ఐఏఎస్) తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అమలు, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. నగరపాలక సంస్థ కార్యాలయం, స్వర్ణ వార్డుల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. రిజర్వేషన్లకు సంబంధించిన అన్ని విషయాలను నోటీసు బోర్డుల్లో పొందుపరచాలని తెలిపారు. అలాగే ఇప్పటి వరకు నిర్వహించిన యూనిఫైడ్ సర్వే లో కులాల వారీగా ఉన్న వివరాలను అందుబాటులో ఉంచామని, వాటిని పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు, సూచనలు మరియు వినతులు స్వీకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన డేడికేటెడ్ కమిషన్ విధానాలు అనుసరిస్తుందన్నారు. వాస్తవ ఆధారాలతో కూడిన సమాచార సేకరించేందుకు జిల్లా, మండల, మున్సిపాలిటీ స్థాయిలో విస్తృత పర్యటనలు కమిషన్ నిర్వహిస్తుందని తెలియజేశారు. వివిధ కుల సంఘాలు, సామాజిక వర్గాలతో ప్రత్యేకంగా సమావేశమై వారి సామాజిక, ఆర్థిక సమస్యలు, కుల ధృవీకరణ పత్రాలుకు సంబంధించిన ఇబ్బందులు తదితర అంశాలపై అభిప్రాయాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, తదితరులు ఉన్నారు.

## అమ్మవారి సేవలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శనివారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద



జేఈవో శరత్, సూపరింటెండెంట్లు రమేష్, ముని చెంగల్రాయులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్ షాక్ తో పనపాకం పంచాయతి ఎలట్ర్యూషన్ భూషణం మృతి

చంద్రగిరి జూన్ 20 మనం న్యూస్: చంద్రగిరి మండలం పనపాకం పంచాయతి పనపాకం పేటలో వీధి దీపాలు మరమ్మతులు చేస్తున్న సమయంలో విద్యుత్ తీగలు తగిలి పంచాయతీ ఎలక్ట్రికల్ హెల్పర్ పాలకూరు నాగభూషణం (55) మృతి చెందారు. శనివారం ఉదయం పనపాకం పేట గ్రామంలో నాలుగు విద్యుత్ స్థంభాలకు వీదిలైట్లు అమర్చి ఐదో స్థంభంలో వీదిలైట్లు అమర్చేందుకు ప్రయత్నం చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి నాగభూషణం మృతి చెందాడు. విద్యుత్ షాక్ తో కరెంట్ పోల్ పైనుంచి క్రిందపడిపోవడంతో స్థానికులు పూతలపట్టు మండలం కొత్తకోట పిహెచ్ సి తరలించారు. అక్కడ డాక్టర్లు అప్పటికే మృతిచెందాడు అనితెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం చంద్రగిరి ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం స్వగ్రామం ఇర్విశెట్టివారిపల్లె తీసుకొచ్చారు. కుటుంబ సభ్యులు సమాచారం మేరకు ఆదివారం 11గంటలకు ధహనక్రియలు నిర్వహించనున్నారు.



## రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్కు ఎన్నిక కాబడిన టు ఇన్ వన్ బాటిల్ ప్రాజెక్ట్

శాంతిపురం మండలం జూన్ 20 మనం న్యూస్:స్థానికమండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలోని బి నారాయణ రెడ్డి సైన్స్ ఉపాధ్యాయుని ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎ.యస్ ప్రణీత్ తయారు చేసిన టూ ఇన్ వన్ బాటిల్ సైన్స్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి పోటీకి ఎన్నిక కాబడిందని చిత్తూరు జిల్లా సైన్స్ ఆఫీసర్ మోహన్ సింగ్ తెలిపారు.ఈ విషయాన్ని తెలుసుకున్న విద్యాలయ యాజమాన్యం గోపాల్ జి అగర్వాల్, ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్ మరియు విద్యాలయ సిబ్బంది ఆ విద్యార్థిని మరియు ఉపాధ్యాయున్ని అభినందించారు.




# రైతులకు అన్నదాత సుఖీభవ ప్రారంభించిన పూతలపట్టు ఎమ్మెల్యే.

- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత చంద్రబాబుకే దక్కింది..
- రైతులకు 22 కోట్ల. 50 లక్షలు వారి వారి ఖాతాలో.
- బంగారుపాలెం మండలంలోని 15400.ంరైతులకు 27 కోట్ల 57. లక్ష రూపాయలు .



బంగారుపాలెం జూన్ 20 మనం న్యూస్. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు. శనివారం పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురలీమోహన్. బంగారు పాల్యం మండలం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురలీమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని రైతులకు రైతు ఖాతాల్లో ఏడాదికి 15400. రైతులకు 27 కోట్ల యాభై మూడు లక్షల రూపాయలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని అన్నారు. ఇందులో భాగంగా మామిడి రైతులకు నాలుగు రూపాయలు కేజీకి సబ్సిడీ కింద ఇచ్చిన ఘనత ఇప్పటి ముఖ్యమంత్రి కే దక్కిందని అన్నారు. అలాగే రెండు సంవత్సరాలకు పూతలపట్టు నియోజకవర్గం 88 కోట్ల రూపాయలతో ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని అన్నారు. గత రెండు సంవత్సరాలు రైతుల కోసం పూతలపట్టు నియోజకవర్గానికి 100 కోట్లు రైతుల అన్నదాత సుఖీభవ పథకం ఇచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తో పాటు మామిడి రైతులకు క్వింటాలకు 4. వేలు రూపాయలు సబ్సిడీ ఇచ్చారని అన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం తరఫున గ్యాస్. పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురలీమోహన్ చేతుల మీదుగా అంగన్వాడి కార్యకర్తలకు అందించారు. అంతకుముందు బంగారు పాలెం నుండి. వెలుతురు చేయను. ఎగువ రాగి మాను పేట. దిగువ రాగిమ ను పెంట. బి ఎల్ కండిగ. వరకు ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు np ధరణి నాయుడు. సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు లోకనాథ్ నాయుడు. తవణంపల్లి మండలం అధ్యక్షులు వెంకటేష్ చౌదరి. యాదగిరి మండల అధ్యక్షులు. మార్కెట్ చైర్మన్ భాస్కర్ నాయుడు. సర్పంచుల సంఘం అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు మాజీ సర్పంచి కోక ప్రకాష్ నాయుడు. వాసు నాయుడు. వ్యవసాయ అధికారి. ఎంఈఓ నాగేశ్వరావు. రఘు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు అధికారులు పలువురు పాల్గొన్నారు.

# లాయర్‌గా చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధారెడ్డి

- విజయవాడ ఏపీ బార్ కౌన్సిల్‌లో 'ఎన్రోల్‌మెంట్' పట్టా స్వీకరణ
- మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోవాలి: పులివర్తి సుధారెడ్డి
- ప్రశ్నించే గొంతుకతో పాటు చట్టపరమైన అధికారం, న్యాయ పరిజ్ఞానం
- నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తల అభినందనల వర్షం



చంద్రగిరి,చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని (వెంకటమణి ప్రసాద్) సతీమణి పులివర్తి సుధారెడ్డి విజయవాడలో జరిగిన అధికారిక సమావేశంలో ఏపీ బార్ కౌన్సిల్ నుంచి న్యాయవాద ఎన్రోల్‌మెంట్ పట్టాను అందుకున్నారు. ఇటీవల చంద్రగిరి మండలంలోని కెఎంఎం కళాశాల పరీక్షా కేంద్రంలో ఆమె 'ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్-21' (AIBE-21) పరీక్షకు హాజరైన సంగతి తెలిసిందే. ఈ జాతీయ స్థాయి పరీక్షలో ఘన విజయం సాధించిన అనంతరం, విజయవాడలో బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారిక సమావేశంలో ఆమె న్యాయవాదిగా రిజిస్టర్ చేసుకుని, చట్టబద్ధంగా తన ఎన్రోల్‌మెంట్ సర్టిఫికేట్‌ను స్వీకరించారు.

**నేటి నుంచి లాయర్ పులివర్తి సుధారెడ్డి:**

లాయర్‌గా పట్టా పొందిన అనంతరం పులివర్తి సుధారెడ్డి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తన మనోభావాలను పంచుకున్నారు. "నేటి నుంచి నన్ను నేను *'లాయర్ పులివర్తి సుధారెడ్డి'* అని చెప్పుకోవడం ఎంతో గర్వంగా, సద్భావంగా ఉంది. నేటి పోటీ ప్రపంచంలో మహిళలుగా మనం అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోవాలి. ఒక మహిళగా, భార్యగా, తల్లిగా, అత్తగా కుటుంబ బాధ్యతలు చక్కబెట్టడంతో పాటు, అటు పుట్టింటికి, ఇటు మెట్టినింటికి గౌరవాన్ని తెచ్చేలా మనల్ని మనం ఎప్పటికప్పుడు మలుచుకుంటూ ముందుకు సాగాలి" అని ఆమె పిలుపునిచ్చారు.

**తల్లిదండ్రులు, అత్తగారి ఆశయాల సాధన:**

ఈ సందర్భంగా ఆమె తన కుటుంబ పెద్దలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. "చదువుకు అంతం లేదు, ప్రతిదీ ఒక కొత్త ఆరంభమే.. ఏదైనా అనుకుంటే సాధించి చూపాలని మా నాన్నగారు ఎప్పుడూ చెబుతుండేవారు. లాయర్‌గా పట్టా అందుకుంటున్న ఈ శుభ తరుణంలో మా తండ్రిగారిని మనస్ఫూర్తిగా గుర్తుచేసుకుంటున్నాను. అలాగే సమాజంలో నీకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలి, మనిషి చనిపోయేంత వరకు ఏదో ఒకటి సాధిస్తూనే ఉండాలని మా అత్తగారు కూడా ఎప్పుడూ ఆకాంక్షించేవారు. గతంలో కుటుంబ బాధ్యతలు, పిల్లల చదువులు, వ్యాపారాల వల్ల సమయం దొరకలేదు. కానీ ప్రస్తుతం నా భర్త పులివర్తి నాని ఎమ్మెల్యేగా బిజీగా ఉన్నారు. అలాగే వ్యాపార రంగంలో మా కుమారుడు వినీల్ బాబు అన్ని బాధ్యతలను చూసుకుంటూ నాకు పూర్తి మద్దతుగా నిలవడంతోనే నేను ఈరోజు నా పట్టుదల, కృషితో లాయర్ కాగలిగాను. ఈరోజు మా అత్తగారు బతికి ఉంటే ఎంతో సంతోషించేవారు" అని సుధారెడ్డి పేర్కొన్నారు.

**ప్రశ్నించే గొంతుకతో పాటు అధికారం ఉండాలి:**


సమాజంలో ప్రశ్నించడానికి కేవలం గొంతు ఒక్కటే ఉంటే సరిపోదని, చట్టబద్ధమైన అధికారం (న్యాయ పరిజ్ఞానం) కూడా తోడైతేనే అన్యాయాన్ని నిలదీసి, సామాన్యులకు న్యాయం చేయగలుగుతామని, అందుకే తాను ఎంతో పట్టుదలగా న్యాయ విద్యను అభ్యసించానని ఆమె స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబాన్ని ఎంతో ఆదరించారని, ప్రజల నమ్మకానికి అనుగుణంగానే తాము కూడా నిరంతరం ప్రజల కోసమే మారుతూ, సేవ చేస్తూ వస్తున్నామని తెలిపారు. తన విజయానికి కారణమైన, ఎల్లప్పుడూ ప్రోత్సహించిన తన కుటుంబ సభ్యులకు, కుటుంబంతో సమానమైన పార్టీ కార్యకర్తలకు ఆమె ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తల అభినందనల వర్షం:**

ఎమ్మెల్యే సతీమణిగా ఎంతో బిజీగా ఉంటూనే లాయర్ పట్టా సాధించడం పట్ల చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యులు మరియు తమ కుటుంబంతో సమానమైన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా అభినందించారు.

## స్వర్ణముఖి నది పునరుజ్జీవనానికి

# 'స్వచ్ఛ స్వర్ణముఖి' ఉద్యమంకోసం



- ఎమ్మెల్యే మద్దతు కోరిన కోలా విశాలి

శ్రీకాళహస్తి, జూన్ 20,మనం న్యూస్:స్వర్ణముఖి నది కేవలం ఒక నది మాత్రమే కాదని, అది మన ప్రాంతపు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యావరణ వారసత్వానికి సజీవ చిహ్నమని 'తేజోభారత్' సంస్థాపక అధ్యక్షురాలు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం బోర్డు మెంబర్ కోలా విశాలి పేర్కొన్నారు. కాలుష్యం, ఆక్రమణల బారిన పడుతున్న పవిత్ర స్వర్ణముఖి నదిని సంరక్షించుకోవడానికి, పునరుజ్జీవింపజేయడానికి 'స్వచ్ఛ స్వర్ణముఖి' పేరిట ఒక ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ ప్రజా ఉద్యమానికి మద్దతు, మార్గదర్శకత్వం అందించాలని కోరుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి శుక్రవారం ఆమె ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న కూటమి సమావేశంలో ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కోలా విశాలి మాట్లాడుతూ.. పంచభూత స్థలాలలో ఒకటైన ప్రసిద్ధ శ్రీకాళహస్తీశ్వర ఆలయం ఈ నదీ తీరాన్నే వెలిసిందని, అలాగే ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి కలంకారీ కళ సైతం ఈ నది నీటిపైనే ఆధారపడి వృద్ధి చెందిందని గుర్తుచేశారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన స్వర్ణముఖి నది నేడు మితిమీరిన వ్యర్థాల విసర్జన, కాలుష్యం మరియు పబ్లిక్ అవేర్నెస్ లేకపోవడం వల్ల తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గంగను ప్రక్షాళన చేసిన 'నమామి గంగే', గుజరాత్‌లోని 'సబర్మతి రివర్‌ఫ్రంట్', మూసి నది పునరుజ్జీవన ప్రయత్నాలతో పాటు ఏపీ ప్రభుత్వం గోదావరి నది సంరక్షణకు చేపట్టిన చర్యల స్ఫూర్తితోనే 'స్వచ్ఛ స్వర్ణముఖి' ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆమె వివరించారు. ఇందులో భాగంగా నదిలో కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి డాక్యుమెంట్ చేయడం... నదీ తీరాలలో క్రమబద్ధంగా పారిశుధ్య డ్రైవ్‌లు నిర్వహించి వ్యర్థాలను తొలగించడం... వ్యర్థాల సేకరణ, వర్గీకరణ కోసం వ్యూహాత్మక ప్రాంతాలలో ప్రత్యేక సౌకర్యాల ఏర్పాటు... నదీ పరివాహక ప్రాంతాల్లో స్థానిక జాతులకు చెందిన మొక్కలను నాటడం... పాఠశాలలు, కళాశాలలు, దేవాలయాలు, పబ్లిక్ ప్రదేశాలలో విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించడం.... యువత, భక్తులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలతో ఒక పెద్ద వాలంటీర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేస్తామన్నారు. "ప్రకృతి సేవయే - సమాజ సేవ" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని, పూర్వీకులు అందించిన స్వర్ణముఖి నదిని రాబోయే తరాలకు క్లీన్ అండ్ గ్రీన్‌గా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోలా విశాలి పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపే స్థానిక ఎమ్మెల్యే నాయకత్వంలో, ఈ 'స్వచ్ఛ స్వర్ణముఖి' కార్యక్రమాన్ని ప్రారంభించి, దీనిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక మోడల్ పర్యావరణ ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆమె ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, బిజెపి కోఆర్డినేటర్ కోలా ఆనంద్ కుమార్, టిడిపి నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యం..

# జిల్లావ్యాప్తంగా శక్తి బృందాల అవగాహన సదస్సులు..



మదనపల్లి, జూన్ 20, మనం న్యూస్:మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్నమయ్య జిల్లా పోలీసు శాఖ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన శక్తి బృందాల ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలు, విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో మహిళలు, బాలికలకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ మహిళలు, బాలికలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొనే భద్రతా సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధానాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అంశాలపై వివరించి, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా లేదా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అపరిచితులతో వ్యవహరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆత్మరక్షణ పద్ధతులపై కూడా అవగాహన కల్పించారు.నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో పాటించాల్సిన భద్రతా నియమాలు, వ్యక్తిగత సమాచార గోప్యత, సైబర్ వేధింపుల నుంచి రక్షణ పొందే మార్గాలను వివరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, సందేశాలకు స్పందించవద్దని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, చిన్నారులకు తక్షణ రక్షణ అందించే శక్తి యాప్ వినియోగం, దాని ప్రయోజనాలపై సమగ్ర అవగాహన కల్పించారు. బాలికల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో చట్టంలోని నిబంధనలను వివరించి, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో కఠిన చర్యలు తప్పవని తెలిపారు. మహిళలపై జరిగే వేధింపులు, ఇతర నేరాల విషయంలో ఎలాంటి సంకోచం లేకుండా పోలీసులను ఆశ్రయించాలని, బాధితుల గోప్యతకు పూర్తి భద్రత కల్పిస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందిస్తుందని స్పష్టం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112 నంబర్లకు కాల్ చేసి పోలీసు సహాయం పొందవచ్చని అధికారులు తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, సురక్షిత సమాజ నిర్మాణం కోసం ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులోనూ మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, శక్తి బృందాల సభ్యులు పాల్గొన్నారు.